**Singers:** Ghantasala, Renuka **Music Director:** TG Lingappa

ఈ మూగ చూపేలా బావా మాటాడగా నేరవా ఓహో మాటాడదే బొమ్మా నీ దరి నే చేరి మాటాడనా ఓహో ..

ఈ మూగ చూపేలా బావా మాటాడగా నేరవా ఓహో మాటాడదే బొమ్మా రెప్పేయకుండా

ఒకే తీరున నువ్వూ చూస్తె నాకేదో సిగ్గౌతదీ ఓహోహో హో // రెప్పేయకుండా //

ఈ సిగ్గు ఈ ఎగ్గు ఎన్నాళ్ళులే // ఈ సిగ్గు //

చేయీ చేయీ చేరా విడిపోవులే // ఈ మూగ //

చల్లగ నీ చేయి నన్నంటితే చటుకున నా మేను ఝల్లంటదీ ఆహాహ్ హా // చల్ల గ //

నా ముందు నిలుచుండి నువు నవ్వితే // నా ముందు //

నా మనసే అదోలాగ జిల్లంటదే // ఈ మూగ //

జాగర్త బావా చెయీ గాజులు ఇవీ కన్న చిన్నారి తొలి మోజులూ ఓహోహో // జాగర్త //

చాటేసె ఎలుగెత్తి ఈ గాజులే // చాటేసే //

ఈవేళా మరే వేళ మన రోజులే ఈ మూగ చూపేలా బావా మాటడగా నేరవా ఓహో మాటడదీ బొమ్మా

www.telugulyrics.org



Contributed By: Narayana Rao Gali